# నీలి రాజ్యపు రాణి

ఎ. ప్రత్యూష



A. Prathyusha

**Story of a Brave Queen**

**NEELI RAJYAPU RANI**

# NEELI RAJYAPU RANI

A. Prathyusha
Mscs III (Final Year)
TGSWRDC, Nizamabad.

SCHOOL OF
EMERGING WRITERS

We sincerely thank

Dr. ALAGU VARSHINI

Secretary, TGSWREIS

| | | |
|---|---|---|
| Book Title | : | Neeli Rajyapu Rani |
| Author | : | A. Prathyusha |
| Chief Editor | : | Dr. K. Sandhya Deepthi |
| ISBN | : | 9789348512758 |
| First Edition | : | 2024 |

Copyright© **A. Prathyusha**

The authors are responsible for the contents of their papers compiled in the publication. The publishers or the printers or the editors are not responsible to any consequences of copyright infringement for the works presented in this volume. In spite of best efforts, there could be some errors in this publication and the reaches are requested to communicate any errors to the editors to avoid any such errors in future.

**Paramount Publishing House**

Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
Sales Offices:
Hyderabad
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
New Delhi
C/14, SDIDC Work Centre Jhilmil Colony, New Delhi-100095,
paramountpublishers@gmail.com I alluriasr2005@yahoo.com
Published by Krishna Prasad Alluri for Paramount Publishing House and printed by him at Sai Thirumala Printers.

SCHOOL OF
EMERGING WRITERS
TGSWREIS

# అనగా... అనగా...

కథ అంటే చాలు పసిపిల్లలు మొదలుకొని పండు ముసలి వరకు అత్యంత ఆసక్తి కనబరిచే ప్రక్రియ కదా! అనగా... అనగా... అంటూ అనేక కథలు మన సాహిత్య బాండాగారాన్ని పరిపుష్టం చేశాయి. అమ్మమ్మ చెప్పే జానపద కథలైనా కథల పుస్తకాల్లోని కథలైన పాఠ్యపుస్తకాల్లోని కథలైన పిల్లలని ఆకర్షించి ఊహాలోకంలోకి తీసుకువెళతాయి. అందుకే సాహిత్యంలో కథలకి ప్రత్యేక స్థానం ఉంది.

కథా అనగా కొంత సత్యాంశం కొంత ఊహ కలిపిన సంభాషణ. నీతి ధర్మం సాహసం శృంగారం దార్యం వంటి విషయాలు వస్తువులుగా తీసుకొని చిత్రింపబడతాయి. వస్తువు, శిల్పం, లక్ష్యం కథకు ప్రధాన సూత్రాలు. అద్భుత శిల్ప సౌందర్యంతో కళ్ళకు కట్టినట్టుగా, మనసుకు హత్తుకునేటట్టుగా, ఆలోచింపజేసేదిగా, హృదయాన్ని అనుభూతితో రసవత్తరం చేసేదిగా ఉండేవి గొప్ప కథలు. ఇలాంటి కథలు తరతరాలైనా నిలిచి ఉంటాయి.

పిల్లల కథలలో ముఖ్యంగా ఊహకు ప్రాధాన్యం ఎక్కువగా ఉంటుంది. పిల్లలను ఆలోచింపజేస్తూ ఒక కొత్త లోకంలోకి తీసుకెళ్లినట్టుగా సందేశాత్మకంగా కొత్త కొత్త విషయాలను నేర్పిట్టుగా ఉంటాయి. కానీ పిల్లలే తమ కోసం రాసుకున్న కథలు స్వచ్ఛమైన భావాలతో ఏ సూత్రాలకు అనువర్తింపకుండా స్వేచ్ఛగా తమ అనుభవాల నుండి పుట్టినవి అయి ఉంటాయి. అలాంటి కోవకు చెందిన కథనే ఈ “నీలి రాజ్యం”.

రచయిత్రి ప్రత్యూష తన డిగ్రీ చదువులు కొనసాగిస్తూనే రచన రంగంలోకి అడుగు పెట్టింది. ‘నీలి రాజ్యం’ కథలో నైయుమి కథా నాయకురాలు. నైయుమి పుట్టుక మొదలు యువరాణి అయ్యేవరకు కథ సాగుతుంది. పిల్లలు కలగాలన్న తల్లిదండ్రుల బాధ, సంతానం అయినప్పుడు తల్లిదండ్రులు పడే సంతోషం, వైయుమి ఎదుగుతున్న తీరు, యువతిగా తన ఆలోచన సరళి, తను స్త్రీ అయినప్పటికీ పురుషులకు దీటుగా పెరగడం, రాజులతో సైతం తలపడడం, సామాజిక బాధ్యతలు స్వీకరించడం, తన రాజ్యాన్ని తన ఆలోచనలకు అనుగుణంగా

మలుచుకోవడం లాంటి అనేకానేక సంఘటనలతో కథ సాగింది. కథ ఆసాంతం సాఫీగా శాంతంగా సాగిపోతుంది. పాఠకులను 'ఓ... పరిపాలన అంటే ఇలా ఉండాలి' అనుకునేలా చేస్తుంది. రాజ్యాన్ని పరిపాలించేవారు సామాజిక బాధ్యత కలిగి ఉంటే ఆ రాజ్యం సుభిక్షమే. తనకు కనిపించిన ప్రతి సంఘటనలో మమేకమవుతూ నైయుమి పాలనా ప్రయాణం అందరికీ ఆదర్శం.

కథానాయకురాలు పరిపాలన విధానంలో ఆమె జీవన విధానంలో రచయిత్రి భావాలు స్పష్టంగా కనిపిస్తాయి. సమాజం పట్ల మంచి అవగాహన కలిగి ఉంది కాబట్టే నైయుమి పాత్ర ద్వారా తన ఆలోచనలను వ్యక్తపరిచింది. రైతులకు విత్తనాలు ఉచితంగా పంపడం, రాజ్యం అంతా వెలుతురు ఉండాలని కోరుకోవడం, తన సుఖాలనుభవిస్తుందో తన ప్రజలు కూడా అలాంటి సుఖాలు అనుభవించాలని కోరుకోవడం, జీవ కారుణ్యం, కళల పట్ల అభిరుచి ఇలాంటివన్నీ బహుశా రచయిత్రి అభిరుచులు కూడా.

మా చిన్ననాట చందమామ, బాలమిత్ర లాంటి మాస, వార పత్రికలు వచ్చేవి. వాటిలో రాజుల కథలు ఎక్కువగా ఆసక్తిగా ఉండేవి. ఈ మధ్యకాలంలో రాజుల కథల కన్నా సామాజిక సమస్యలపైనే ఎక్కువగా కథలు వస్తున్నాయి. కానీ రచయిత్రి ప్రత్యూష మళ్లీ అలనాటి రాజుల కథలను గుర్తు చేసింది. చక్కటి రచన శైలితో ఆకట్టుకునే విధంగా ఈ దీర్ఘ కథను రాసిన ప్రత్యూష అభినందనీయురాలు. మరిన్ని కథలను రాస్తూ రచనా రంగంలో పేరు సంపాదించాలని ఆశీర్వదిస్తూ...

డాక్టర్. శారదాహన్మాండ్లు<br>
ప్రముఖ రచయిత్రి<br>
నిజామాబాద్.

CHIEF EDITOR:
Dr. K. Sandhya Deepthi

ILLUSTRATIONS BY:
Lingampalli Venkatesh

# *Letter to the Readers*

To exist, is to create. We wish our young souls to become creators of stories —stories that talk that sing, that move; stories that show and wish to be seen. School of Emerging Writers is enthralled by the essential vision, which is to democratise creativity: to let the minds of our up-and-coming generation of story-tellers delve into every possible dimension of thought, to let their imagination unfold the 'very own' narratives and to let their expression be channeled around ways which leave a liberal room to manoeuvre in the process of self-discovery.

The Book-Writing Project is keen to reconnoiter the process of sharing common imagination and how such a united creative spirit eventually shapes assertiveness among students towards thought. Academics establish strict frontiers; sometimes, institutionalise the charisma of growing and learning within the classroom contexts. Nevertheless, no one is better than a mentor who can map through the mental geography of student community. As a diverse range of skills among students are ceasing to evolve due to a lack of diversity in opportunities— primarily in the arts — one needs to choose to be disquiet about limiting someone's potential by not creating opportunities. Because, as teachers and leaders, we need to create spaces; spaces that accommodate all variety of talents. For that reason, an initiative as this becomes instrumental in constructing one's own creative capabilities outside the traditional framework of academics; discovering and trusting their own selves as capable individuals. We therefore, dream of a liberal space where the boundaries of language, of genre and of subject are discerningly alleviated, helping students stand up to their own individual and collective anxieties.

The famous martial artist, cultural icon and often ideally referred to as "artist + philosopher", Bruce Lee states, "You must be shapeless, formless, like water. When you pour water in a cup, it becomes the cup. When you pour water in a bottle, it becomes the bottle. When you pour water in a teapot, it becomes the teapot. Water can drip and it can crash. Be water, my friend." 'To be water', as Bruce Lee unequivocally suggests, be the life-force of this endeavour; be immeasurably accommodative of everything and every infinitesimal idea sparkling far away in the imaginative minds of this young generation. Discover the brightest and the farthest stars.

Dr. K. Sandhya Deepthi
Coordinator,
School of Emerging Writers,
TGSWREIS.

## About the Artists



Sathvika Dyagali has offered the most beautiful paintings for the work, *Neeli Rajyapu Rani*. Sathvika the poet and the artist, is the author of 'Neeli Swapnaalu' (2021) which is a compilation of 100 poems accompanied by 100 paintings and Swecha Binduvulu (2022) which is a thoughtful lyrical meditation in Haiku verse. She hails from Bandarenjal Village, Bichkunda Mandal, Telangana. She finished her graduation from TSWRDC, Nizamabad in the year 2021 and finished her masters in Telugu Literature from Telangana University, Dichpally.

| S.No. | Title | Page. No. |
|---|---|---|
| 1. | నీలిరాజ్యం | 1–2 |
| 2. | అవమానం | 3–4 |
| 3. | మనస్సులోని బాధ | 5–6 |
| 4. | నిజమైన ప్రేమ | 7–8 |
| 5. | రాజ్యపు ప్రజలు | 9–10 |
| 6. | పుట్టుక | 11–12 |
| 7. | పసిపిల్ల అల్లరి | 13–14 |
| 8. | అమ్మాయి కోరిక | 15–16 |
| 9. | అమ్మప్రేమ | 17–18 |
| 10. | పట్టుదల | 19–20 |
| 11. | ఉదారగుణం | 21–22 |
| 12. | శిల్పాల అందాలు | 23–24 |
| 13. | స్నేహం విలువ | 25–26 |
| 14. | మేలుకొల్పు | 27–28 |
| 15. | రంగురంగుల సీతాకోక చిలుక | 29–30 |
| 16. | చుక్కల అందాలు | 31–32 |
| 17. | జీవిత పుస్తకము | 33–34 |
| 18. | తొలి గురువు | 35–36 |
| 19. | విద్య | 37–38 |
| 20. | సమయం విలువ | 39–40 |
| 21. | గెలుపు వంతెన | 41–42 |
| 22. | తండ్రిప్రేమ | 43–44 |
| 23. | క్షుద్బాధ | 45–46 |
| 24. | న్యాయం | 47–48 |
| 25. | ధనప్రియులు | 49–50 |
| 26. | విజయం | 51–52 |
| 27. | స్వేచ్ఛ | 53–54 |
| 28. | మనిషితత్వం | 55–56 |
| 29. | సంగీతం | 57–58 |
| 30. | గుఃపాఠం | 59–60 |
| 31. | భూమిపై పాత్ర | 61–62 |
| 32. | అరణ్యపు అలంకారం | 63–64 |
| 33. | రెప్పపాటు పరిచయం | 65–66 |
| 34. | మాట నిలుపుకోవడం | 67–68 |
| 35. | | 69–70 |
| 36. | భూదేవి కుమారుడు | 71–72 |
| 37. | కొవ్వొత్తి వెలుగు | 73–74 |
| 38. | పదవి | 75–76 |



# నీలిరాజ్యం

అనగనగా ఒక నీలిరాజ్యం అనే ఉండేది. ఆ రాజ్యాన్ని 'విష్ణుదేవరాయ' అనే రాజు పరిపాలి స్తున్నాడు. ఈయన భార్యపేరు 'ఇంద్రయాని'. ఈ రాజ్యం పసిపిల్లల అల్లరులతో, అందమైన నవ్వులతో, పెద్దవారి ఓర్పులకు, గౌరవాలకు పుట్టినిల్లులాంటిది. ఈ దంపతులు వారి జీవితాన్ని సంతోషంగా గడుపుతూ ఉండగా, ఒకరోజు పక్కరాజ్యపు యువరాజు అయిన రుద్రుడు వీరిని విందుకు ఆహ్వానించారు.

# అవమానం

విష్ణుదేవరాయలు గారు వీరి భార్యతో కలిసి రుద్రుడి రాజ్యానికి చేరుకున్నారు. అందరూ కలిసి ఒక్కొక్కరి రాజ్య సమస్యలు చెప్పుకుంటారు. చూసస్తూ చూస్తూండగానే విందు సమయం ఆరంభం అయింది. అందరూ కలిసి విందు ప్రారంభించారు. ఒకరి గురించి ఒకరు తెలుసుకుంటున్నారు. ఆ సమయంలో అందరు ఆనందంగా ఉన్నారు. అదిచూసి గిట్టనివారు, విష్ణుదేవరాయుల్ని అవమానించడం మొదలుపెట్టారు. నీలి రాజ్యానికి రాజు అయిన విష్ణుదేవరాయులు వారికి వారసత్వం లేకపోవడం సిగ్గుచేటు, అయిన ఈ రాజ్యానికి రాబోయే కాలంలో రాజుకానీ, రాణి కానీ ఉండరన్న మాట అని విష్ణుదేవరాయులును అవమానిం చారు. దానితో రాజుగారికి కోపం వచ్చి, వారి రాజ్యానికి అవమానంతో తిరిగి వెళ్ళిపోతారు.



4

A. Prathyusha


Neeli Rajyapu Rani

# మనస్సులోని బాధ

రాజుగారికి జరిగిన అవమానం చూడలేక వారి భార్య అయిన ఇంద్రయాని తన మనస్సులో తానే బాధ పడుతుంది. తనవల్లనే ఈరోజు రాజుగారికి అవమానం జరిగిందని ఆమె దు:ఖ సముద్రంలో మునిగి తేలుతుంది. తన మనస్సును తానే శిక్షించు కుంటుంది. పైకి అందరితో నవ్వుతూ మాట్లాడుతూ తన మనస్సు లోని బాధను ఎవరికి చెప్పుకోలేదు.

# నిజమైన ప్రేమ

రాణి అయిన ఇంద్రయాని దు:ఖించడం చూసిన విష్ణుదేవరాయులు ఇంద్రయానిని ఓదార్చుతారు. నువ్వు ఎందుకు ఏడుస్తున్నావు అని అడిగాడు. దానితో ఇంద్రయాని నా వల్లనే మీకు ఈ అవమానం జరిగింది, నన్ను క్షమించండి అని అడిగింది. రాజుగారు రాణి అయిన ఇంద్రయాని కన్నీరును తుడుస్తూ, ఇందులో నీ తప్పు లేదు. నువ్వు బాధపడకు అంటూ ఒకరినొకరు ఓదార్చుకుంటూ వారి బాధని పంచుకుంటారు. మనిద్దరిలో ఎవ్వరికి ఏమైనా శిక్ష మాత్రం ఇద్దరి మనసులకీ, అని రాజుగారు తెలుపుతారు.



7


A. Prathyusha



Neeli Rajyapu Rani

# రాజ్యపు ప్రజలు

విష్ణుదేవరాయులు వారి భార్య ఇద్దరు కలిసి ఈ రాజ్య ప్రజలను సొంత పిల్లలుగా చూసుకునేవారు. ఎవరు ఏ ఆపదలో ఉన్నా ముందుండి వారికి సహాయం చేసేవారు. ఈ రాజ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకునేవారు. ఒకరోజు రాజ్యంలో పనిచేసే ఓ స్త్రీ ఇంద్రయాని బాధపడడం గత రెండురోజులుగా గమనిస్తుంది. వారి సమస్యను తెలుసుకోవడానికి చాలా ప్రయత్నాలు చేసింది. చివరికి రాణిగారు వారి సమస్యను తెలిపారు. అప్పుడు ఆ స్త్రీ తన సమస్యకు పరిష్కారం తన దగ్గర ఉందని, మీ కోరిక నేరవేరాలంటే పొద్దున్నే లేచి శివాలయానికి వెళ్ళి నదిలో స్నానం చేసి, నిండు మనస్సుతో, కోరిక కోరుకుంటే నేరవేరుతుంది. అని ఇంద్రయానితో చెబుతుంది. అది విన్న ఇంద్రయాని గారు మరుసటిరోజే శివాలయానికి వెళ్ళి, నదిలో స్నానం చేసి మనస్సులో తన కోరికను కోరుకుంటుంది.

# పుట్టుక

ఇంద్రయాని శివుడిని దర్శించుకొని ఏడాది అవుతుంది. తన కోరిక తీరుతుందో లేదో అని రోజురోజుకు నమ్మకం కూడా తగ్గిపోతుంది. ఒకరోజు రాణిగారికి కళ్ళు తిరుగుతాయి. అప్పుడు రాజుగారు వైద్యుడిని పిలిపించి రాణిగారికి ఏమైందో చూడమని కంగారు పడతాడు. అప్పుడు వైద్యుడు రాజుగారిని చూసి, ఒక చిలిపి నవ్వు నవ్వుతాడు. అది చూసిన రాజుగారు ఏమైంది అని వైద్యుడిని అడుగుతాడు. వైద్యుడు, 'శుభవార్త రాజుగారు, మన రాజ్యానికి యువరాజు రాబోతున్నాడు', అని తెలుపుతారు. దాంతో రాజుగారి సంతోషం కట్టలు తెంచుకుంది. రాజ్యంలోని వారందరికి ధాన్యం, ధనం దానం చేస్తాడు. అలాగే వస్త్రదానం కూడా చేస్తాడు. కొన్నిరోజులకు రాణిగారి శ్రీమంతం అంగరంగ వైభవంగా జరిగింది. రాణిగారికి తొమ్మిదవ నెల రానేవచ్చింది. అప్పుడే పురిటినొప్పులు మొదలయి రాణిగారికి ఆడబిడ్డ పుట్టింది.



A. Prathyusha



A. Prathyusha

# పసిపిల్ల అల్లరి

ఆ ఆడపిల్ల అల్లరితో, ఆ రాజ్యంలో సుఖసంతోషాలు ఎక్కువయ్యాయి. ఆ అమ్మాయికి నీలాంజనదేవి అనే నామకరణం చేశారు. తన రాజ్యంలో తాను పట్టీలు పెట్టుకొని తిరుగుతూ ఉంటే తన కాలి మువ్వల శబ్దం విని విష్ణుదేవరాయులు, ఇంద్రయాని చాలా సంతోషపడేవారు. తన కాళ్ళ మువ్వల సప్తస్వరాలు తన రాజ్యానికి సిరి సంపదలు అని ఆనందపడతారు. కొన్నిరోజులకు నీలాంజనదేవిని యుద్ధ విద్యలు నేర్చుకోవడానికి గురువు వద్దకు పంపుతారు. నీలాంజనదేవి పట్టుదలను చూసి గురువుగారు ఆశ్చర్యపోతారు.

# అమ్మాయి కోరిక

నీలాంజనదేవికి చిన్నప్పుడు వాళ్ళ అమ్మ ఇంద్రయాని చందమామను చూపిస్తూ గోరుముద్దలు పెడుతుండేది. ఇంద్రయాని నీలాంజనదేవి చేతులకు గోరింటాకు పెడుతూ అర్ధరాత్రి ఆకాశంలోని పున్నమి చంద్రున్ని చూపిస్తూ కథలు చెబుతూ తన ప్రేమను తెలిపేవారు. చిన్నప్పుడు నీలాంజనదేవి ఆకాశంలోకి చూస్తూ చంద్రుడు కావాలని అల్లరి చేసేది. అదిచూసిన ఆమె తండ్రి ఒక తెల్లని బుగ్గను తీసుకొచ్చి చందమామ, ఈ బుగ్గ ఇద్దరు అక్కాచెల్లులు, వీరిద్దరు గొడవ పెట్టుకొని బుగ్గ కిందికి వచ్చేసింది, చందమామ ఆకాశంలోనే ఉండిపోయింది. ఆపైన ఉన్న చందమామ కూడా కిందకి వస్తే ఇలాగే ఉంటుంది అని బుగ్గను తీసుకొచ్చి తన కూతురిని ఆనంద పరిచాడు. అలా ఆ బుగ్గ పగిలిపోతుందేమో అని ఆమె చుట్టూ మొత్తం బుగ్గలుపెట్టి ఇవన్నీ చందమామలు నీకేనమ్మ అనిచెప్పాడు. దాంతో అమ్మాయి కోరిక తీరుతుంది.

A. Prathyusha





Neeli Rajyapu Rani



A. Prathyusha

# అమ్మప్రేమ

నీలాంజనదేవి మొదటిగా అక్షరాలు నేర్చుకున్నప్పుడు తన తల్లి కళ్ళలోని ఆనందాన్ని తను వర్ణించలేకపోయింది. అమ్మా, నన్ను నీవు కన్నప్పుడు నీ ముఖంలోని ఆనందం ఆకాశానికి అందనంత ఎత్తులో ఉండేనేమో. నీ కళ్ళలోని వెలుగు కోటి దివ్వెల కాంతి కన్న ఎక్కువే ఉండేనేమో, అని చెప్పింది. తన గురించి నీలాంజనదేవి చెప్పిన తీరును చూసి రాణిగారు ఎంతో సంతోషించారు. తన ప్రేమను తన కూతురిపై మరింత పెంచుకుంది. తన కూతురికి ఏ కష్టం రాకుండా కంటికి రెప్పలా కాపాడుకునేది. నీలాంజనదేవి కంట్లో నలకపడితే తన తల్లి కంట్లో నీళ్ళు తిరిగేవి.

# పట్టుదల

నీలాంజనదేవి ఏది చూసినా, చదివినా వెంటనే అలవాటు చేసుకునేది. ఒకరోజు తన రాజ్యంలో కర్రసాము పోటీలు జరుగుతున్నాయి. రాజుగారితోపాటు నీలాంజనదేవి కూడా ఆ చోటికి వెళ్ళింది. ఆ కర్రసాము చూసి తనుకూడా కర్రసాము నేర్చుకుంటాను అని తన తండ్రికి సందేశాన్ని తెలిపింది. అలా నెలరోజులలో కర్రసామును నేర్చుకొని అబ్బాయిలను సైతం మట్టి కలిపించేది. తను ఏ పనినైనా పట్టుదలతో పూర్తి అయ్యేవరకు నిద్రకూడా పోయేది కాదు.

A. Prathyusha



19



Neeli Rajyapu Rani


A. Prathyusha

# ఉదారగుణం

నీలిరాజ్యానికి దగ్గరలోనే ఒక దట్టమైన అడవి ఉండేది. ఒకరోజు నీలాంజనదేవి మేడపైనుంచి చూస్తుండగా, అందమైన మూగజీవులు కనిపించాయి. అలా వాటిని చూస్తూ అడవి అందాన్ని ఆస్వాదిస్తూ నిలబడిపోయింది. అలా ఆ అడవిని చూస్తూ ఉండగా, ఒకవేటగాడు తన ఆకలి తీర్చుకోవడం కోసం మూగజీవులను వేటాడగా ఒక జింక గాయపడింది. అది చూసిన నీలాంజనదేవి సైనికులను పిలిచి ఆ గాయపడిన జింకను తీసుకురమ్మని ఆదేశించింది. గాయపడిన జింకను చూసి తన మనస్సు తల్లడిల్లిపోయింది. వైద్యుడిని పిలిపించి ఆ జింకకి వైద్యం చేయించింది. అప్పటినుంచి ఆ జింక అంటే తనకి పంచప్రాణాలు. ఆ జింకను వదిలి ఒక్కక్షణం కూడా ఉండేది కాదు.

# శిల్పాల అందాలు

నీలిరాజ్యంలో పూర్వకాలం నుంచి శిల్పుల కుటుంబం ఉండేది. వారు తరతరాలుగా రాజ్యంలో శిల్పాలను చెక్కి వచ్చిన డబ్బుతో వారి కుటుంబాలను పోషించేవారు. శిల్పి ఒక రాతిని చెక్కి, చెక్కి తన చేతులకు బొబ్బలు వచ్చినా పట్టించుకోకుండా ఆ రాతిని అందంగా తీర్చిదిద్దుతారు. చివరికి శిల్పానికి ప్రాణం పోసి తను అప్పటివరకు పడ్డ బాధ మర్చిపోతాడు. అలా రాజ్యంలో ఎన్నో దేవాలయాలకు శిల్పాలను చెక్కి రోజు రాతికి పూజలు జరిగేలా చేస్తారు. ఆ శిల్పాలు, ఎవరైనా కొత్తవారు రాజ్యంలోకి వారికి స్వాగతించేందుకు గున్న ఏనుగులను చెక్కి ఆ రాజ్యపు అందాన్ని మరింతగా ముస్తాబు చేస్తారు. శిల్పి తనలోని ప్రతిభతో రాతిని కూడా అందంగా అలంకరిస్తాడు. ఆ శిల్పి చెక్కిన అందాన్ని చూసి కవి తన కవిత్వంతో ఆ శిల్పం యొక్క అందాన్ని వివరించడానికి, అక్షరాలను అన్నింటిని ఒక దగ్గరికి చేర్చి, రాజుగారికి కవిత్వాలు చెబుతాడు కవి.

A. Prathyusha





Neeli Rajyapu Rani



A. Prathyusha

# స్నేహం విలువ

నీలాంజనదేవి తన రాజ్యంలో పనిచేసేవారి పిల్లలతో ఎంతో స్నేహభావంతో ఉండేది. వారినుంచి ఆ రాజ్యంలో ఏఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకునేది. ఎక్కువ, తక్కువ అనే బేధాలు లేకుండా పెద్దవారిని గౌరవించేది. వారి పిల్లలకు సహాయంగా ఉండేది. వారిలో ధైర్యాన్ని నింపుతూ, చెలిమిని చేస్తూ వారి పుట్టిన రోజులకు బహుమతులు ఇస్తూ వారిని విందుకు పిలిచేది. యువరాణి అనే గర్వం లేకుండా తన స్నేహితులపై ప్రేమతో వారి గుడిసెల వద్దకు వెళ్ళి గంజి అన్నం తినేది. అదిచూసిన ఆ రాజ్య ప్రజలు అందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేసేవారు. తను గుడిసెల వద్దకు వెళ్ళి రాజ్య ప్రజల మనస్సులో స్థానం సంపాదించుకుంది.

# మేలుకొల్పు

నీలిరాజ్యానికి యువరాణి అయిన నీలాంజనదేవి అనేక విద్యలను నేర్చుకుంది. మొగవారు ఆడవారి కన్నా ఎక్కువ అని అందరూ నమ్మేవారు. ఆ నమ్మకాన్ని తొలగించడానికి నీలాంజనదేవి ఆ రాజ్యంలోని ఆడపిల్లలను పిలిపించి వారికి కర్రసాము, కత్తి తిప్పడం లాంటివి నేర్పించింది. ఆ రాజ్యంలోని స్త్రీలందరికి తోడుగా ఉంటూ అందరిని ముందుకు నడిపించేది. చదువులకు, సంప్రదాయాలకు ప్రతిరూపంగా తన రాజ్యాన్ని మార్చింది. ఆడవారి కన్నా మొగవారు ఏం ఎక్కువ కాదు, అందరూ సమానమే అని స్త్రీలను మేలుకొల్పింది. వారి కాళ్ళపై వారు నిలబడే విధంగా వారిని తీర్చిదిద్దింది. అలా యువరాణి అయిన నీలాంజనదేవి తన గౌరవాన్ని మరింతగా పెంచుకుంది.

A. Prathyusha



27



Neeli Rajyapu Rani


A. Prathyusha

# రంగురంగుల సీతాకోక చిలుక

నీలిరాజ్యంలో ఒక ఉద్యానవనం ఉంది. అక్కడ అన్ని అందమైన రంగురంగుల సీతాకోక చిలుకలు ఉండేవి. అక్కడ ఉండే పూలమొక్కల చుట్టూ గొంగడి పురుగులు ఉండేవి. పువ్వులపైన తుమ్మెదలు ఝూర్ఝూ అంటూ శబ్దం చేస్తూ వనాన్ని శబ్దంతో నింపేశాయి. ఆ వనంలో ఉయ్యాలలో ఆడుకుంటున్న యువరాణి వాటిని చూస్తూ వాటి వెంటనే పరుగులు తీస్తుంది. అక్కడ ఎన్నో రకాల రంగురంగుల సీతాకోక చిలుకలను చూసింది. యువరాణి ఉద్యానవనంలో నిలబడగానే సీతాకోక చిలుకలు మొత్తం యువరాణి శరీరంపై వాలాయి. అది చూసిన చెలికత్తెలు కూడా యువరాణి వద్దకు వెళ్ళారు. అక్కడ యువరాణి, చెలికత్తెలు కలిసి సీతాకోక చిలుకలను పట్టుకోవడానికి పరుగులు తీస్తున్నారు. అలా పరిగెత్తి, పరిగెత్తి అందరు అలసిపోయేవారు.

# చుక్కల అందాలు

యువరాణి అయిన నీలాంజనదేవి ఒకరోజు రాత్రి చెలికత్తెలతో కలిసి కోటపైన భాగానికి వెళ్ళింది. అలా సేద తీర్చుకోవడానికి వెళ్ళిన వారందరూ ఆకాశాన్ని చూస్తూ చుక్కలు వెదజల్లే వెలుగును చూస్తూ అక్కడే ఉండిపోయారు. ఆ చుక్కలను తెంపి మాలగా చేయాలి అని అనుకుంది. అలాగే రాలే చుక్కలను దోసిట్లో నింపుకోవాలనుకుంది. నింగిలో ఉన్న చుక్కలను భూమిపైకి తెచ్చి ముగ్గువేయాలి అని అనుకుంది నీలాంజనదేవి. అలా ఆ సమయంలో చాలా సేపు అక్కడే వుండి ఆ చల్లని వెన్నెలను ఆ నక్షత్రాలను చూస్తూ ఆస్వాదించుకుంటూ ఉన్నారు. నీలాంజనదేవి ఆ రాత్రి తను చూసిన వెన్నెలను, చుక్కలను ఎప్పటికి మర్చిపోకుండా తన మనస్సులో ముద్రించేసుకుంది.

A. Prathyusha





Neeli Rajyapu Rani



A. Prathyusha

# జీవిత పుస్తకము

నీలాంజనదేవి తన జీవితంలో ఎందరో పురోహితులు చెప్పిన మాటలువినేది. అలా చదువుతూ ఉండగా రాజ్యంలోని ప్రజలను కలిసింది. అలా ప్రజలందరిని కలిసి వారియొక్క జీవిత చరిత్రలను తెలుసుకుంది. ఒక్కొక్కరి చరిత్ర నీలాంజనదేవికి ఒక్కొక్క జీవిత సత్యాన్ని నేర్పింది. జీవితమంటే ఏంటో అర్థం అయ్యేలా చేసింది. అలా ప్రజల జీవితాలు చదివిన నీలాంజనదేవి ఎవరికి ఏ కన్నీటి గాథ కూడ ఉండకూడదు అని నిర్ణయం తీసుకొని వారికి కొలువులు ఇచ్చింది. ప్రతి పండగకు వారికి కొంత డబ్బు, కొత్త బట్టలు, బియ్యం, కూరగాయలు వారికి ఇచ్చేది.

# తొలి గురువు

అందరికి తొలిగురువు వారి అమ్మనే ఉంటుంది. అలాగే ఈ రాజ్యంలోని ప్రజలకు మాత్రం నీలాంజనదేవి తొలిగురువు. ఎందుకంటే ఎవ్వరికి ఏ ఆపద వచ్చినా వీరు నా ప్రజలు అని వారిని ఆపదలో ఆదుకునేది. వారికి ఏ కష్టం వచ్చినా వారిలో ధైర్యాన్ని నింపి వారికి అమ్మగా మారింది. ఆ రాజ్య ప్రజలను నీలాంజనదేవి వారి వెన్నుండి కంటికి రెప్పలా చూసుకునేది.



Neeli Rajyapu Rani



A. Prathyusha

# విద్య

నీలి రాజ్యంలో స్త్రీలు, పురుషులు ఇద్దరు సమానమే అని నీలాంజనదేవి తన రాజ్య పురోహితులకు చెప్పి అందరికి విద్యను అందించేలా చేసింది. పక్క రాజ్యాలలో స్త్రీలకు విద్య ఎందుకు అని, స్త్రీలు పురుషుల కంటే ఎందులోనూ ఎక్కువ కాదని వారికి చదువు నేర్పించకుండా, పురుషులకు మాత్రమే విద్యను బోధించే వారు. అలాంటివి విన్న నీలాంజనదేవి తన రాజ్యప్రజలకు విద్యను, అలాగే యుద్ధం ఎలా చేయాలో కూడా నేర్పింది. నీలాంజనదేవి నీలిరాజ్యంలో స్త్రీలను కూడా యుద్ధసైన్యంలో చేర్చుకుంది.

# సమయం విలువ

యుద్ధానికి యుద్ధ ధర్మం ఉంటుంది. యుద్ధ ధర్మాన్ని విష్ణుదేవరాయులు గారికి అతని తండ్రి చెప్పిన మాటలను నీలాంజనదేవితో వివరించాడు. మన రాజ్య యుద్ధ ధర్మం ప్రకారం సూర్యాస్తమయం వరకు యుద్ధం ముగించాలి. యుద్ధంలో విజేతలుగా నిలిచిన వారి కోటపై జెండాను ఎగరవేయాలి, అని చెబుతారు. యుద్ధం కొనసాగుతూ ఉండగా నీలాంజన తన తండ్రి చెప్పిన మాటలు గుర్తుకువస్తాయి. అప్పుడు సైనికులతో నీలాంజనదేవి సూర్యాస్తమయం దగ్గరికొస్తుంది. మనం యుద్ధాన్ని  జయించి వాళ్ళ రాజ్యంపైన జెండాను ఎగురవేయాలి అని నీలాంజనదేవి సైనికులతో చెపుతుంది. అదివిని, సైన్యం ఇంకా వేగంగా యుద్ధం చేయడం మొదలుపెట్టారు. ఎలాగైనా యుద్ధంలో విజయం సాధించి యువరాణి తమ సైన్యంపై పెట్టుకున్న నమ్మకాన్ని మరింత పెంచాలి అనుకున్నారు. మొత్తానికి సూర్యాస్తమయం అయ్యేవరకు యుద్ధం ముగించుకొని, విజయం సాధించి శత్రురాజ్యపు కోటపై జెండా ఎగురవేశారు.

A. Prathyusha



Neeli Rajyapu Rani


A. Prathyusha

# గెలుపు వంతెన

విష్ణుదేవరాయులు రాజ్యంలోలేని సమయంలో పక్క రాజ్యపు రాజు అయిన రుద్రుడు యుద్ధశంఖం పూరించాడు. అది చూసిన నీలాంజనదేవి ఆమె తండ్రి రాజ్యంలో లేడు అని భయపడకుండా ఆమె మెదడుకు పదునుపెట్టింది. తానే యుద్ధం చేయడానికి నిశ్చయించుకుంది. యువరాణి మొదటిసారి యుద్ధభూమిలో సైన్యంతో కలిసి అడుగుపెట్టింది. అది చూసిన రుద్రుడు, యువరాణిని హేళనగా చూస్తూ గట్టిగా నవ్వాడు. ఆడదానితో యుద్ధమా? అని మాట్లాడాడు. పైగా యువరాణితో ఇలా అన్నాడు, 'ఎంతో గొప్ప గొప్ప రాజకుమారులు, రాజులు నాతో తలపడి నా చేతిలో ఓడిపోయి, ఓటమిని అంగీకరించి వారి రాజ్యాలకు వెళ్ళిపోయారు. నువ్వు ఒక స్త్రీవి, నిన్ను, ఓడించడం మాకు ఏమంత పెద్దపనికాదు అని, ఓ స్త్రీకి యుద్ధం అవసరమా అంటూ మాట్లాడాడు. అయినా సరే యువరాణి వెనుదిరుగలేదు. అప్పుడు రుద్రుడు యువరాణికి ఒక శరతుపెట్టాడు. నువ్వు యుద్ధంలో ఓడిపోతే రాజ్యం వదిలి వెళ్ళిపోవాలి. నీ తండ్రితో సహా నీ ప్రజలందరూ నాకు క్షమాపణ చెప్పుకోవాలి అని అన్నాడు. ఆ శరతుకి నీలాంజన ఒప్పుకుంది. యుద్ధం మొదలైంది. ఆ యుద్ధంలో నీలాంజనదేవి అందరిని ఓడించడం చూసిన రుద్రుడికి చెమటలు పట్టడం మొదలైంది. ఒంట్లో భయం మొదలైంది. క్షణంలోనే నీలాంజనదేవిని రుద్రుడిని ఓడించి గెలుపు వంతెన నిర్మించుకుంటుంది.

# తండ్రిప్రేమ

నీలాంజనదేవిని తన తండ్రి చిన్నప్పటినుంచి అల్లారుముద్దుగా పెంచాడు. నీలాంజనదేవి కోటలో పట్టీలు పెట్టుకొని తిరగడం చూసి సంతోషించిన తండ్రి, ఆమె ధైర్య సాహసాలను చూసి చాలా గర్వపడ్డాడు. తనలోని ధైర్యాన్ని రాజ్య ప్రజలకు పంచుతూ వారితో ముందడుగు వేస్తూ అందరికి నేనున్నాను అని భరోసాను ఇచ్చింది. తన రాజ్యంపై ఎవరి చూపు పడకుండా చూసుకుంటుంది. రాజ్యప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవడం చూసి విష్ణుదేవరాయుడి కళ్ళలోంచి ఆనందభాష్పాలు మొదలయ్యాయి. దానికి తోడు యుద్ధంలో ఎందరో మహావీరులను మట్టి కలిపించిన సత్తా తనకు ఉన్నది. యుద్ధబలంతో పాటు బుద్ధి బలాన్ని ఉపయోగించి ఇతరుల గుండెల్లో గుబులు పుట్టించింది. ఇలా యువరాణి చేసే పనులను చూసి ప్రజలు అందరూ యువరాణి మీద మరింత గౌరవాన్ని పెంచుకున్నారు. ఇది చూసిన విష్ణుదేవరాయులు ప్రేమతో యువరాణిని దగ్గరికి తీసుకొని, 'నేను ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో అమ్మ, ప్రతిసారి మన రాజ్యాన్ని, రాజ్యప్రజలను కాపాడుతూ రాజ్యపరువును నిలబెడుతున్న దేవతవు నీవు,' అని అతని సంతోషాన్ని ఆమెకు తెలుపుతూ ముందుకు నడిపించాడు.

A. Prathyusha



Neeli Rajyapu Rani



A. Prathyusha

# క్షుద్బాధ

నీలిరాజ్యంలో మూడురకాల మనుషులు ఉండేవారు. ధనవంతులు, మధ్యవర్తులు, బీదవారు. అయితే ధనవంతులు రోజు ఆకలి వేయగానే పంచభక్ష పరమాన్నాలు తింటుంటారు. ఎక్కువగా భోజనాలు వృధా చేస్తారు. మధ్యవర్తులు పనిచేసుకుంటూ వచ్చిన డబ్బులతో కొంచెం భోజనం వండుకొని ఈరోజు తినగా మిగిలింది, రెండవ రోజు తింటారు. మూడవవారు ఆ రోజు వారికి పని దొరికితేనే వారికి భోజనం దొరుకుతుంది. లేదంటే ఆ రోజు వారి కుటుంబం మొత్తం పస్తులు ఉంటారు. అని ఆ ప్రజలు యువరాణికి తెలియజేశారు. ఆరోజునుంచి ఆ రాజ్యంలో ఎవరు ఆకలితో ఉండకూడదు అని యువరాణి గారు ఒక నిర్ణయం తీసుకున్నారు. ఆకలితో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రతినెల రెండు సంచిల బియ్యం, ఐదు కిలోల కూరగాయలు ఇవ్వాలి అని అందరికి వివరిస్తుంది. ఆరోజునుంచి ఆ రాజ్యంలో ఎవరు ఆకలితో ఉండేవారు కాదు. ప్రజలంతా నీలాంజనదేవి తమ సొంత అమ్మలాగా చూసుకునేవారు.

# న్యాయం

నీలిరాజ్యంలోని ప్రజలకు ఎలాంటి అన్యాయం జరిగిన వారు నీలాంజనదేవి వద్దకు వెళ్ళి జరిగిన విషయాన్ని వివరించేవారు. అప్పుడు నీలాంజనదేవి వివరంగా పరీక్షించి ఎవరి తప్పు ఉంటే వాళ్ళకు శిక్షను విధిస్తుంది. వారి కుటుంబాలకు ఎలాంటి లోటు లేకుండా సహాయం చేస్తుంది. కుటుంబంలో ఒక్కరు తప్పు చేస్తే శిక్ష మొత్తం కుటుంబానికి వేయకుండా ఆ వ్యక్తికి మాత్రమే విధించేది. ఆ కుటుంబానికి సహాయం చేసి పేరు నిలబెట్టుకుంది. నీలాంజనదేవి. నిజాయితీగా ఉండేవారికి ఎప్పుడు లోటు చేయదు. ఇది యువరాణి గారి నైజం.



Neeli Rajyapu Rani


A. Prathyusha

# ధనప్రియులు

ప్రతీ ఒక రాజ్యంలో కొంతమంది ధనప్రియులు ఉంటారు. దాని కోసం ఏమైనా చేస్తారు. కాని ఆ ధనం ఎప్పుడు ఆపదలో ఆదుకోదు అని తెలుసుకోలేరు. వారు చేసేది తప్పు అని వారి మనస్సుకు తెలిసినా, మనస్సు ఆ తప్పుని అంగీకరించినా కూడా వారు ఆ పనిచేస్తారు. అలాంటి పనులు చేసి మనస్సాక్షిని దూరం చేసుకుంటారు. కుటుంబాన్ని దూరం చేసుకోవడానికి సిద్ధపడతారు. చివరికి ఆ రాజ్యాన్ని పరిపాలించే యువరాణిని చంపితే ధనం వస్తుందని తెలుసుకొని, ఆ యువరాణిని చంపడానికి కూడా సిద్ధపడి, చివరికి తమ ప్రాణాలను కోల్పోతారు. అప్పుడు ఆ ధనం వారికి ఎప్పటికి రాదు, అని తెలిసే సమయానికి ప్రాణాలు కోల్పోయే పరిస్థితిలో ఉంటారు. అందుకే ఉన్నన్ని రోజులు ధనానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వకుండా వీలైతే ఇతరులకు సహాయం చేయండి.

# విజయం

ఒకరోజు విష్ణుదేవరాయులు సభలో రాజ్యం గురించి చర్చిస్తుండగా అక్కడికి ఆదిత్య కళికల అనే వ్యక్తి వచ్చాడు. అతనికి అందరూ స్వాగతం పలికారు. ఈయన పాచికల ఆటలో నైపుణ్యం కలవాడు. రాజుగారి మర్యాదలు అన్ని తీసుకున్నాక తానెందుకు వచ్చాడో తెలిపాడు. ఈయన విష్ణుదేవరాయులుతో ఇలా అన్నాడు, 'నాతో పాచికలు ఆడి నన్ను ఓడించే వారు ఈ ప్రపంచంలో లేరు. ఒకవేళ మీ రాజ్యంలో ఎవరన్నా ఉన్నారా? ఉంటే నాతో పోటీపడి నన్ను ఓడించండి. ఒకవేళ మీరు ఓడిపోతే మీరు మీ రాజ్యపు ప్రజలు నాకు బానిసలుగా ఉండాలి. నేను ఇంకో మూడు రోజుల తర్వాత వస్తాను. అప్పటి వరకు నాతో పోటీపడే ధైర్యం ఎవరికి ఉందో తెలుసుకోండి,' అని చెప్పి వెళ్ళిపోయాడు. అప్పుడు రాజుగారికి ఏం చేయాలో  అర్థం కావడం లేదు. అంతలో నీలాంజనదేవి అక్కడికి వచ్చి నాన్నగారు నేను ఆడుతాను పాచికలు నాకు వచ్చుకదా అని భరోసానిచ్చింది. దానికి రాజుగారు ఒప్పుకున్నాడు. అలా మూడవరోజు రానేవచ్చింది, ఆదిత్య కళికలా రాగానే ఆట మొదలుపెట్టారు. ఆటను ఒకరిని మించి ఒకరు పై ఎత్తులు వేస్తున్నారు. ఆయన విజయానికి దగ్గరగా వస్తున్న కొద్ది రాజ్యంలోని ప్రజలందరికి చమటలు పడుతూ, భయం ఎక్కువైతుంది. అతను విజయం నాదే అని అనుకునే ఒక నిమిషం ముందు యువరాణి ఆయన ఎత్తుకు పై ఎత్తు వేసి విజయాన్ని సాధించింది. ఇది చూసిన రాజ్యంలోని వారందరు సంతోషించారు. యువరాణి గెలవడంతో ఆదిత్య కళికల ఓటమిని అంగీకరించాడు. యువరాణి దగ్గరికి వెళ్ళి తల దించుకొని నేను ఓడిపోయాను. విజయం నిన్ను సిద్ధించింది. అని యువరాణికి వెల్లడించాడు. ఇన్ని రోజులు నన్ను ఓడించేవారు ఇంక పుట్టలేరు అని అనుకున్నాను. కానీ నువ్వు నన్ను ఓడించడంతో పాటు నా తలపొగరును దించేశావు, నన్ను క్షమించండి, అని క్షమాపణ కోరుకున్నాడు. విష్ణుదేవరాయులు యువరాణి విజయం చూసి చాలా సంతోషించాడు.

A. Prathyusha


Neeli Rajyapu Rani


A. Prathyusha

# స్వేచ్ఛ

నీలిరాజ్యపు ప్రజలందరికి ఏది తప్పు? ఏది ఒప్పు? అని చెప్పే స్వేచ్ఛ వారికి ఉంది. వారికి ఎప్పుడైన తప్పు జరిగితే ఆ విషయంలో యువరాణిని నిలదీసే స్వేచ్ఛని యువరాణి వారికి కల్పించింది. ఎవరు ఏ స్థాయిలో ఉన్నారు, వారు చేసింది తప్పు అయితే అది తప్పు అని ధైర్యంగా నిలదీసే స్వేచ్ఛ మీకు ఉంది. అందుకే మీ ముందు ఎవరన్న తప్పు చేస్తే అది తప్పు అని నీవు ఖచ్చితంగా తెలియజేయాలి, అని తెలిపారు. నీ కళ్ళముందు ఎవరికి అన్యాయం జరిగినా వెంటనే రాజ్యంలోకి వచ్చి జరిగిన విషయాన్ని నాతో చెప్పవచ్చు అని చెప్పింది. అలాగే యువరాణి వల్ల కూడా ఏ తప్పు అయినా జరిగితే తనను కూడా నిలదీసి, ప్రశ్నించే హక్కు వారికి ఉంది, అని ప్రజల యొక్క హక్కులను గుర్తుచేసింది నీలాంజనదేవి.

# మనిషితత్వం

మనిషి ఎంత గొప్ప స్థాయిలో ఉన్న పక్కన ఉన్న మనిషి ఆపదలో ఉన్నప్పుడు వారికి తోడుగా ఉండి సహాయం చేయాలి అని నీలాంజనదేవి చెప్పింది. వారికి ఆపద ఉంటే చూసి నవ్వడం కాదు. వీలైతే వారికి తోచినంత సహాయం చేయాలి. నేనున్నాను అనే భరోసా వారికి ఇవ్వాలి. నీలాంజనదేవి సహాయం చేసే మనస్తత్వం కలిగిన అమ్మాయి. నీలాంజనదేవి ఇతరులకు సహాయం చేస్తూ, గౌరవిస్తూ వారి రాజ్య గౌరవాలను మరింత పెంచింది.


Neeli Rajyapu Rani



A. Prathyusha

# సంగీతం

నీలాంజనదేవికి కృష్ణుని మురళి గానంతో మరియు పసిపిల్లల నవ్వులతో, కోకిల గొంతులతో, అమ్మ చేతిగాజుల సవ్వడితో కూడిన సంగీతం అంటే ఎంతో ఇష్టం. నీలాంజనదేవికి చిన్నప్పటినుండి సంగీతం అంటే ఇష్టం ఉండడంతో ఆమె తండ్రి అయిన విష్ణుదేవరాయుడు సంగీతం తెలిసిన గురువుని రాజ్యానికి పిలిచి తన కూతురు నీలాంజనదేవికి సంగీతం నేర్పించమని చెప్పాడు. ఆమెకు సంగీతం నేర్పించినందుకు కొన్ని బంగారు నాణేలు, వజ్రాలు బహుమతిగా ఇచ్చాడు. నీలాంజనదేవి తన సంగీతంతో అందరిని సంతోష పరిచేది.

# గుణపాఠం

రామయ్య, లింగయ్య అనే ఇద్దరు వ్యక్తులు ఉండేవారు. ఒకరోజు వారు కొత్త ప్రాంతాలు చూసి రావడానికి వెళ్దాం అని మాట్లాడుకున్నారు. అయితే వారికి ఎంత డబ్బు కావాలో లెక్కించుకున్నారు. రామయ్య దగ్గర 400 నాణేలు ఉన్నాయి. లింగయ్య దగ్గర డబ్బు లేకపోవడంతో లింగయ్య రామయ్యను కలిసి నా దగ్గర డబ్బులేదు అని చెబుతాడు. అప్పుడు రామయ్య నా దగ్గర ఉన్న 400 నాణేల నుంచి నీకు 200 నాణేలు ఇస్తాను అని అంటాడు. అందుకు లింగయ్య సరే అని తల ఊపాడు. వారి ప్రయాణం మొదలైంది. అలా వెళ్తూ, వెళ్తూ ఉండగా లింగయ్య ఇలా ఆలోచించాడు. రామయ్య దగ్గర ఉన్న మిగతా 200 నాణేలు కూడా తన సొంతం కావాలి అని లింగయ్యకు దురాశ వచ్చింది. లింగయ్య, రామయ్య దగ్గర మిగిలిన 200 నాణేలు కూడా నావి అని గొడవ పడటం మొదలుపెట్టాడు. అప్పుడు వారు ఇద్దరు గొడవపడుతుండగా ఒక రాజ్య సైనికుడు చూసి యువరాణితో ఇలా చెబుతాడు. వీరిద్దరు మన రాజ్యంలో కొత్తగా కనిపిస్తున్నారు, బహుశా దొంగలు అయివుంటారు, అని వివరిస్తాడు. వెంటనే యువరాణి వారిని తమ దగ్గరికి తీసుకొని రమ్మని చెప్తుంది. దాంతో సైనికులు వెళ్ళి వారిద్దరిని తీసుకువస్తారు. యువరాణి వారిని అడుగుతుంది. మీరు ఎవరు? అప్పుడు వారు ప్రభవ రాజ్యానికి చెందిన వ్యక్తులం అని చెప్పి, జరిగిన విషయాన్ని యువరాణిగారితో చెప్పారు. అప్పుడు ఆ ప్రశ్నకు సమాధానంగా యువరాణి వారి దగ్గర ఉన్న డబ్బుని ఇక్కడే పెట్టి, ఉదయం రండి అని చెప్పింది. వారు అలాగే ఉదయం కాగానే యువరాణి గారి వద్దకు వెళ్ళారు. అప్పుడు యువరాణి రెండు సంచుల్లో ఆ రాజ్యానికి సంబంధించిన నాణేలు పెట్టింది. అందులో ఎవరివి ఏవో తీసుకోండి అని చెప్పింది. రామయ్య వెళ్ళి అతని డబ్బు అతను తీసుకుంటాడు. లింగయ్య వెళ్ళి వేరే డబ్బు తీసుకుంటాడు. అలా చేయడంతో లింగయ్య దొంగ అని అర్థం చేసుకొని అతనికి శిక్ష అమలు చేసి, అతనికి బుద్ధి వచ్చేలా మంచి గుణపాఠం చెప్పింది నీలాంజనదేవి అలాగే లింగయ్యకు జరిమానా కూడా విధించింది.

A. Prathyusha 59



Neeli Rajyapu Rani


A. Prathyusha

# భూమిపై పాత్ర

ఒకరోజు యువరాణి రాజ్యంలోకి వెళ్తుండగా ఒక నది కనిపించింది. అక్కడ ఒక చాకలి నదిలో బట్టలు ఉతుకుతున్నాడు. అలా ఇంకొంచెం ముందుకు వెళ్తే ఒక కుమ్మరి, కుండలు చేస్తూ, వడ్రంగి తలుపులు చేస్తూ కనిపించారు. అది గమనించిన యువరాణి వారిని కలిసి మొదటగా చాకలిని అడిగింది. మీరు ఎందుకు బట్టలు ఉతుకుతున్నార? అని. ఇది నా బతుకుతెరువు అమ్మ ఇలా చేయగా వచ్చిన డబ్బుతో నేను నా కుటుంబాన్ని పోషిస్తాను అని చెప్పాడు. తరువాత కుమ్మరిని అడిగితే కుండలు చేయడం నా వృత్తి, ప్రాణం లేని మట్టి తెచ్చి నాకు నచ్చిన రూపంలో వాటికి ప్రాణం పోస్తాను అని చెబుతాడు. అలాగే ఆ కుండ ఎండకాలం చల్లని నీటికోసం, గృహప్రవేశంలో నవధాన్యాలకోసం, ఎవరైనా చనిపోయాక కుండ కొట్టడం కోసం వివిధ రకాలుగా ఉపయోగించడం ద్వారా నాకు కొంచెం డబ్బు వస్తుంది అని చెప్పాడు. తర్వాత వడ్రంగిని కలిసింది. అతను ప్రతి ఇంటికి తలుపులు చేస్తాను అంటూ చెప్పాడు. ఇలా ఈ భూమిపై జీవించే ప్రతి ఒక్కరికి ఒక కథ ఉంది. మరి నాకథ ఏంటి అని నీలాంజనదేవి వారిని అడిగింది. అప్పుడు వారు మీరు ఇక్కడ పుట్టినప్పటి నుండి మాకు పనిదొరికింది. మీరు కావాలంటే ఏదైనా చిటికెలో మీ ముందు ఉంచుతాం. అలాంటిది మీరు పనిచేయడం ఏంటి అమ్మగారు. మీకు కావలసిన పనులు అన్నీ మేం చేసిపెడతాం. మీరు ఎప్పటిలాగే మమ్మల్ని కన్నబిడ్డలుగా చూసుకోండి అదే మీ పాత్ర అని అంటారు.

# అరణ్యపు అలంకారం

నీలిరాజ్యంలో ఉన్న అరణ్యం కన్నుల విందుగా ఉండేది. ఆ వార్త విన్న యువరాణి ఆ అరణ్యంలోకి వెళ్ళి, అక్కడ కొండలపై నుంచి పారే జలపాతాలు, వాటి శబ్దాలు, నీటిలో ఉండే కలువలు, బాతుల బెకబెకలు, పక్షుల కిలకిల రాగాలు, పొదల్లో తెల్లని కుందేలు, పింఛం విప్పి నాట్యం చేసే నెమలి, వృక్షంపై పరుగుతీసే ఉడతలు, కోకిల రాగాలు వింటూ, చూస్తూ యువరాణి అక్కడ కూర్చుండిపోయింది. అక్కడ ఉండే దట్టమైన వృక్షాలతో నిండిన అరణ్యంలో యువరాజు అయిన మృగరాజు తోటి జంతువులతో కలిసి అరణ్యంలో విహారయాత్ర చేస్తున్నాడు. కోతులు వృక్షంపైకి దూకి తలకిందులుగా ఊగుతున్నాయి. ఉడుతలు తినడానికి పండ్లను తీసుకొని చెట్లపైకి ఎక్కుతున్నాయి. సింహం గంభీర శబ్దం చేసుకుంటూ గుహలోకి అడుగులు వేస్తుంది. జింకలు చంగు చంగున గెంతుతున్నాయి. ఏనుగుల శబ్దం విని యువరాణి ఏనుగు నోట్లో పండ్లు పెట్టింది. అలా అరణ్యపు అలంకారాన్ని ఆస్వాదించింది నీలాంజనదేవి.


Neeli Rajyapu Rani



A. Prathyusha

# రెప్పపాటు పరిచయం

నీలాంజనదేవి ఉద్యానవనంలో ఉన్నప్పుడు ఒక పురుషుడు కనిపించాడు. అతనిని చూసిన యువరాణి నీవు ఎవరివి? అని అడిగింది. అతను శశిదపురి రాజ్యపు రాజకుమారుడ్ని అని, అతనిపేరు 'అశోకవర్మ' అని చెప్పాడు. అతను చూడటానికి చాలా ఎత్తుగా, అందంగా ఉన్నాడు. అతని రూపం చూసిన యువరాణి తన నివాసమందిరానికి వెళ్ళినప్పటినుండి అతని ఆలోచనలతో ఏ పనిచేసినా అతని ఊహలో జీవిస్తుంది. చివరికి ఆమె అతని తోడు కోరకుంటున్నాను అని ఆమె తండ్రికి తెలియజేసింది. అప్పుడు నీలిరాజ్యపు యువరాణికి శశిదపురి రాజ్యపు యువరాజుకు పెళ్ళి జరుగుతుంది. యువరాణికి పెళ్ళి అయిన తర్వాత, ఇద్దరు ఆనందంగా ఉండడం చూసిన రాజుగారు చాలా సంతోషించారు.

# మాట నిలుపుకోవడం

యువరాణికి, యువరాజుకి పెళ్ళి అయిన కొన్ని రోజులకు విష్ణుదేవరాయులు గారికి పక్షవాతం వచ్చి కాళ్ళు, చేతులు పడిపోయాయి. రాజ్యంలో ఉన్న వైద్యులు అందరు వచ్చి మహారాజుకి వైద్యం చేయడం ప్రారంభించారు. రాజుగారికి ఆరోగ్యం క్షీణిస్తుంది. అలా చూస్తు ఉండగా శ్రావణ మాసం వచ్చింది. రాజు తండ్రి అయిన భూషణ దేవరాయ రాజుకి విష్ణుదేవరాయులు మాట ఇవ్వడం జరిగింది. ప్రతి సంవత్సరం ఇరవై జంటలకు పెళ్ళి చేయిస్తాను అని చెప్పాడు. అలా ప్రతి సంవత్సరం ఇరవై జంటలకు పెళ్ళిలు చేస్తూ ఉన్నారు. కానీ ఈ సంవత్సరం విష్ణుదేవరాయుల వారి ఆరోగ్యం బాగాలేని కారణంగా ఇరవై జంట పెళ్ళిలు జరగవేమో అని అందరు అనుకున్నారు. భూషణ దేవరాయల వారి కాలంలో పేదల పరిస్థితులు చూసి, వారి గుండె చలించింది. ఆ పరిస్థితులను చూసి భూషణ దేవరాయలవారు ఒక నిర్ణయానికి వచ్చారు. ప్రతి ఏటా ఇరవై జంటలకు దుర్గామాత సాక్షిగా పెళ్ళిళ్ళు జరిపించాలని నిర్ణయించుకున్నారు. అనుకున్న ప్రకారంగా ఆ సంవత్సరం నుండి శ్రావణమాసంలో ఇరవై జంటలకు పెళ్ళిళ్ళు జరిపిస్తూ వచ్చారు. పెళ్ళిళ్ళు జరిపించడంతో పాటు ఆడపిల్లలకు అత్తింట్లో కావలసిన పెళ్ళి సామగ్రి మొత్తం పంపిణీ చేయించారు. భూషణ దేవరాయుల చివరి

క్షణాలలో ఈ రాజ్యాన్ని వృద్ధి పరచడంతోపాటు ఇరవై జంటల పెళ్ళిళ్ళు చేయించాలని విష్ణుదేవరాయుల వద్ద మాట తీసుకున్నారు. తండ్రికి ఇచ్చిన మాట ప్రకారం విష్ణుదేవరాయుల వారు ప్రతి ఏటా కళ్యాణాలు జరిపించారు. కానీ ఇప్పుడు ఆయన జరిపించే స్థితిలో లేరు. ఇచ్చిన మాట తప్పుతున్నారంటూ ప్రజలు కొంతమంది హేళనగా మాట్లాడడం నీలాంజనదేవి చెవినపడింది. ఏది ఏమైనాసరే ఈ సంవత్సరం కూడా ఇరవై జంటల పెళ్ళిళ్ళు జరిపిస్తానని నీలాంజనదేవి ప్రకటించింది. అప్పటివరకు చూద్దాంలే అనుకున్నారు ప్రజలందరు. శ్రావణ మాఃసంలో ఓ శుభముహూర్తాన ఇరవై జంటల పెళ్ళిళ్ళు జరిపించి మాట నిలుపుకుంది నీలాంజనదేవి. రాజ్యంలో ఏ పరిస్థితులు ఎదురైనా భూషణ దేవరాయుల వంశం వారు మాట నిలుపుకుంటారని ప్రజలు గట్టిగా నమ్మారు. అలా తన తాతకు ఇచ్చిన మాటను నిలబెట్టింది నీలాంజనదేవి.



A. Prathyusha



Neeli Rajyapu Rani

# భూదేవి కుమారుడు

నీలిరాజ్యంలో ఎక్కువశాతం రైతులు ఉండేవారు. ప్రతిరైతు భూమి చదునుచేయడం మొదలుపెట్టినప్పటి నుండి పంట చేతికి వచ్చేవరకు కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూసేవారు. ఒకరోజు ఉన్నట్టుండి నీలాంజనదేవికి పంట పొలాలు చూడాలనిపించింది. తండ్రి అనుసారంతో చెలికత్తెలను వెంటబెట్టుకొని పంట పొలాలవైపు నడిచింది. ఆ పంట పొలాలను చూస్తే నీలాంజనదేవికి ఆనందం ఉరకలెత్తింది. చాలాసేపు ఆ పంట పొలాల్లో విహరించి, రాజ్యభవనానికి తిరిగివచ్చింది. తన మంత్రిని పిలిపించి, తన రాజ్యంలోని రైతుల గురించి ఆరాతీసింది. మంత్రి ఇలా చెప్పడం మొదలుపెట్టాడు, 'యువరాణి మన రాజ్యంలోని రైతులు ఎల్లకాలం శ్రమిస్తూ ఉంటారు. నేలను కన్నతల్లిగా భావిస్తారు. భూమి చదును చేసి ముందు భూదేవికి కొబ్బరికాయ కొట్టి మొదలుపెడుతూ పని దిగ్విజయం కావాలని కోరుకుంటారు. భూమిని చదును చేసినప్పటి నుండి పంట చేతికి వచ్చేవరకు కంటిమీద కునుకులేకుండా శ్రమిస్తారు. పంట చేతికి వచ్చాక భూదేవి తమ కోరిక నెరవేర్చిందని పండగలు చేసుకుంటారు. ఆకలి తీర్చుతున్న భూదేవికి మనస్ఫూర్తిగా దండం పెడతారు. అందుకే రైతును భూమిపుత్రుడు అంటారు.' నీలాంజనదేవి భూమిపుత్రుల గురించి తెలుసుకొని వాళ్ళ శ్రమను అర్థం చేసుకొని వారికి విత్తనాలు ఉచితంగా పంపిణీ చేయించడం మొదలుపెట్టింది.



A. Prathyusha

# కొవ్వొత్తి వెలుగు

ఒకరోజు రాజ్యంలో గట్టిగా వీచిన గాలి వలన దీపాలు ఆరిపోయాయి. రాజ్యం మొత్తం చీకటితో నిండి ఉన్నది. అప్పుడు రాజ్యంలో పనిచేసే ఒక పని అమ్మాయి ఒక కొవ్వొత్తిని తెచ్చి యువరాణి గదిలో పెట్టింది. అది చిన్నగా ఉన్నప్పటికి ఎంతో వెలుగు వెదజల్లుతున్నది. అది చూసిన యువరాణి ఇది చూడటానికి చాలా అందంగా ఉన్నది, అని చెప్పింది. ఆమె గదిలో ఉండే వెలుగులాగే రాజ్యంలో కూడా ఉండాలి అని, దీపావళి రోజు రాజ్యం మొత్తం కొవ్వొత్తులు పెట్టించింది. ఆ వెలుగు చూస్తే పండగ మొత్తం వాళ్ళ రాజ్యంలోనే ఉన్నట్టుగా కనిపించింది. ఆ వెలుతురు చూసిన ప్రజలు అందరూ వారి రాజ్యంలోనే కాక వారి ముఖాల్లో కూడా కాంతులు నింపుకున్నారు.



A. Prathyusha



Neeli Rajyapu Rani

# పదవి

యువరాణి గారు రాజ్యాన్ని పరిపాలించే హోదాకు వచ్చినప్పటినుంచి ఎవరికి ఏ కష్టం, నష్టం రాకుండా చూసుకుంటుంది. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి ఆకలి తీర్చింది. రాజ్యంలో ఉండే వివిధ రకాల సమస్యలను తీర్చింది. తన రాజ్యంపైకి యుద్ధానికి వస్తే రాజ్యంలోని స్త్రీల సహాయంతో యుద్ధంలో గెలిచి తన రాజ్యాన్ని కాపాడుకున్నది. అంతటి ధైర్యశాలి ఈ రాజ్యంలోని ప్రజలందరి సమస్యలను తీర్చి, తన పదవిని నిలుపుకొని తన గౌరవాన్ని మరింత పెంచుకొని తన రాజ్యంపై ప్రేమను కోటిరెట్లు పెంచుకున్నది. తన ప్రజలపై ప్రేమ ఆకాశమంత పెంచుకొని తన పదవికి న్యాయం చేసిన యువరాణి నీలాంజనదేవి

## About the Author



Asadi Prathyusha, daughter of Asadi Muthilingam and Asadi Nagajyothi hails from Kondur, Nizamabad. Her siblings are Asadi Praneetha and Asadi Prathibha. Prathyusha had seen many girls being discriminated in various situations in the society. She strongly believes that women are not inferior to men in any way and her work 'Neeli Raajyapu Rani' reflects the same idea. The short stories in her work unveil the life of women in the ancient times, especially looks at the rigid rules and restrictions laid down for women during olden days. A queen named, Neelaanjana Devi defeats a king in the battle. She proves that women are equal to men in physical strength.

Prathyusha's intention in writing this beautiful piece of work is to bring a change towards discriminating women in the society. Women can achieve more than men if she aspires. Women is the super power of the universe. Prathyusha finished her schooling at ZPHS, Thirmanpally. She finished her intermediate from KGBV, Makloor. She is currently pursuing her graduation (MSCs III year) from TSWRDC, Nizamabad. She enjoys art, travel and music. She is much inspired by her English lecturer, Dr. K. Sandhya Deepthi.

School of
Emerging Writers

Telangana Social Welfare
Residential Educational Institutions Society

9 789348 512758